శ్రీ కల్యాలింగేశ్వర శతకము

13709

శ్రీ కన్నులింగేశ్వర శతకము

— * కవి * —

బళ్ళ బసవలింగదాసు

(అంగ...)

ప్రతులు 1000

— * అచ్చొత్తించినవారు * —

శ్రీయుతులు [illegible] గారు, ([illegible])

1947

పీఠిక

సీ. శ్రీబత్తులాన్వయ ♦ క్షీరాబ్ధిసంభవ
పరిపూర్ణశీతల ♦ కిరణుఁడెవఁడు?
సరసులనానంద ♦ సరసులఁ దేల్చెడు
నిపుణతఁగల, హార్మో ♦ నిష్టుయెవఁడు?
కవిబుధగాయకా ♦ గ్రిణులకుం జేయూత
నిచ్చు చాదరణఁ ♦ గాపించు నెవఁడు?
వసుధలో "క్షేమమాం ♦ బా పోలయాఖ్య" పి
తరులు ప్రేమను బెంపఁ ♦ బెరిఁగెనెవ్వఁ
డట్టి నాసఖుఁడైన కా ♦ మయ్యనామ
ధేయుఁడీ శతకంబు ము ♦ ద్రించుకొనుటకు
ధన సహాయ మొనర్చె వ ♦ దాన్యుఁడితనిఁ
గణ్వలింగేశ్వరుఁడు సదా ♦ కాచుఁగాత!

ఉ. బత్తుల నాదరించు కల ♦ వారలు బత్తులవారు, వారిలోఁ
జిత్తజనాశ పాద సర ♦ సీరుహయుగ్మ నితాంతచింతనా
యత్తుఁడవీవు! నీకు కకు ♦ భాంతవిశాలయశంబు సర్వసం
పత్తి నొసంగుఁగావుత! ను ♦ మాపతి కామయమిత్రరత్నమ

చ. కృతులవసించు మానవుల ♦ కీర్తి కిఁజావుఘటిల్లదంచు, నీ
మతినిఁదలంచి, మత్కృతిని ♦ మన్ననఁజేసితి విద్యవైభవో
న్నతియుఁ గుబేరునంతటి ధ ♦ నంబు లభించినఁ గీర్తి కల్గునే?
కృతుల వసింపకున్న యెడ ♦ నీవు చిరాయువుఁగీర్తిఁ బొందుమా!

ఉ. దేవల వంశజా! బసవ ♦ దేవుని నిత్యముఁ గొల్చుచుందువా
దేవుని నామధేయము మ ♦ దీయము, కాన, జనింపఁజేసె స
ద్భావము నీకుచిత్తమునఁ ♦ దానభిమానము నుంచకుందునే?
వేవిధి మండపేట మఠ ♦ పీఠపతిన్ బసవేశుఁగొల్చెదన్.

ఇట్లు,
గ్రంథకర్త.

క. శ్రీదసఖ పాదకమలా
స్వాదభ్రమరున్, మదీయ ♦ భావాబ్జానాం
భోదానిలు, పెనుమత్స మ
హాదేవ కవీంద్రుఁ గొలుతు ♦ నశ్రాంతంబున్.

కణ్వాలింగేశ్వర శతకము.

శా. శ్రీ కైలాస పురీనివాస! కరుణా ♦ సింధూ! జగద్రక్షకా!
కాకోలాంకిత కంధరా! పశుపతీ! ♦ గౌరీప్రియా! దేవతా
నీకస్తుత్య పదారవింద యుగళా! ♦ నిర్వాణ సామ్రాజ్య ద
త్తా! కాపాడఁగ రావదేల? దయలే ♦ దా? కణ్వాలింగేశ్వరా!

2

మ. ముదముంగొల్పెడు పుచ్ఛలాన్వకుసుధాం ♦ భోరాశిజాతేందు, స
ర్వదిశానంత విశాలసద్యశు, భ్రిమ ♦ ద్దాసాగ్రిణిన్ ధీమణిన్
మదనాంతోత్తమ పాదపద్మ భజనున్ ♦ మద్దేశికస్వామినిన్
మదిలోనెంచెద నేటికోళ్లిడుచు సాం ♦ బా! కణ్వాలింగేశ్వరా!

3

మ. వరకారుణ్య హృదంబుజుండవనియున్ ♦ భక్తార్థయోద్యోగ స
ద్బిరుదాయత్తుఁడవంచు, భక్తనివహా ♦ భీలోజ్వలోద్రేక దు
ర్భరకష్టాటవి పావకుండవనుచున్ ♦ బల్కన్ స్మృతుల్గాన స
త్వర మీదీనునిఁగావరమ్ము శివసాం ♦ బా! కణ్వాలింగేశ్వరా!

4

శా. శేషాలంకృతవేష! శీతనగజా ♦ సీమంతినీహృద్యపీ
యూషప్రస్ఫుటభాష! మూర్ధ్నగత వి ♦ ద్యుత్స్వర్ణదీఘోష, సం
తోషాయత్త మహామనీష! విదళ ♦ ద్ద్రోహాత్తకల్మాష! దో
షా షట్పాద ఫలీ విశేషే! ఫణిభూ ♦ షా! కణ్వలింగేశ్వరా!

5

శా. కాంతాలోలుఁడునైన మల్హణకవిన్ ♦ గారుణ్యమొప్పారఁగా
సంతోషంబునవచ్చి కాచితివి వా ♦ త్సల్యంబుతో, నాపయిన్
బంతంబున్ ధరియించినాఁడ విదినా ♦ ప్రారబ్ధమా యేమి? ని
శ్చింతుంజేసి కృతార్థుఁజేయవె ననున్ ♦ శ్రీ కణ్వలింగేశ్వరా!

6

మ. మును నే జన్మములెన్ని దాల్చితినొ, ము ♦ న్ముందెట్టి యాకారమా
తనువున్దాల్పఁగనుంటినో, యెవరిన ♦ మ్మా!యంచుఁబిల్వంగఁను
టినొ, నాకే తనువివ్వొసంగినను గా ♦ నీ నీపదధ్యానమున్
మనమందు న్మఱువంగఁజేయకుము సాం ♦ బా! కణ్వలింగేశ్వరా!

7

మ. కవినై నిర్మలకీర్తిచంద్రికలు ది ♦ క్సంధుల్ దిశల్ నింపినన్
భువిలో మేడలు నిల్వుటద్దములు భూ ♦ ముల్గల్గి దేవేంద్రవై
భవముల్గల్గినఁ బ్రేమపూర్ణమగు దాం ♦ పత్యంబుఁగైకొన్న నిన్
స్తవముంజేయనిజన్మ నిష్ఫలము రు ♦ ద్రా! కణ్వలింగేశ్వరా!

8

శా. ఱాలన్ రువ్విన వానికిచ్చితివి ని ♦ ర్వాణంబు, దూషించు వా
చాలుం గాచితివంట, నీస్మరణపూ ♦ జల్ మానకున్నట్టి న
న్నేలా కష్టము పాలుచేసెదవు? నీ ♦ వే దీనునింగావ స
ర్పాలంకార శరీర! రమ్ము శివసాం ♦ బా! కణ్వలింగేశ్వరా!

9

మ. మరణంబొందిన వారలన్‌గని నరుల్ ♦ మందాత్ములై నిన్ను సం
స్మరణం జేయుచుఁజింతనుండెదరు సం ♦ సారాంబుధిన్ మున్గి,తా
మరయంగాభువి నుట్టిఁగట్టుకొనియు ♦ య్యాలూగువారొక్కొ?సృ
ష్టిరహస్యంబిదియేకదా పశుపతీ! ♦ శ్రీకణ్వాలింగేశ్వరా!

10

శా. శ్రీమచ్చంద్ర కళాకిరీట! పరమే ♦ ష్ఠిస్తుత్య భాగృగ్యజు
స్సామాథర్వణవేద ఘోట! విలస ♦ త్స్వర్గాపగాజూట! భృ
చ్ఛ్యామ ప్రోద్ధతకాలకూట! హుతభు ♦ గ్జ్వాలో జ్వలాక్షి ప్రతి
ష్ఠామంజిష్ఠలలాట! రౌప్యనగకూ ♦ టా! కణ్వాలింగేశ్వరా!

11

మ. కరిచుట్టంబొకో, పాము బాంధవుఁడొకో ♦ కన్నప్పయేనీకు ద
గ్గఱ చుట్టంబొకొ,లూతయేహితుఁడొకో ♦ కార్పణ్యమున్ వీడినన్
బరిరక్షింపఁగరమ్మ్న, రానియెడలన్ ♦ నావల్లకాదంచు స
త్వరమే తెల్పుము నాగభూష! శివసాం ♦ బా! కణ్వాలింగేశ్వరా!

12

మ. "కవితన్నేర్చిన కారణంబునఁగదా ♦ కష్టంబువాటిల్లె నీ
కవివేకీ"! యని పెక్కురాడినను భా ♦ ధాయత్తునింజేసిరీ
కవితారత్నము నీకృపామృతమునన్ ♦ గల్గెన్గదా పార్వతీ
ధవ! యవ్వారి మతిన్మరల్పుము మహా ♦ త్మా! కణ్వాలింగేశ్వరా!

13

మ. నిను నిందించి హరిన్ భజించి, హరినిన్ ♦ నిందించి నిన్గొల్చు వా
రనయంబున్నరకంబునందుఁబడి, తీ ♦ వ్రాభీల దుర్వార యా
తనలంబొందుదురంచు, వేదములుశా ♦ స్త్రంబుల్ సదా తెల్పఁగా
మనుజుల్ వాదమొనర్ప నేల? శివసాం ♦ బా! కణ్వాలింగేశ్వరా!

14

మ. గిరిజాతాధర చుంబనాది సురత ♦ క్రీడోద్భవానంద వి
స్ఫురితాత్ముండవునై త్వదాలయచరం ♦ బుల్ "తాళితాబేళ్ల"తో
సరసంబాడుచు, దేహమున్మఱచు హా ♦ ర్షంబందు నీవుండ, నె
వ్వరునన్నాచెదరీశ్వరా! ఘటించినా ♦ వా? కణ్వలింగేశ్వరా!

15

మ. ఘనచంచల్లత క్రైవడిన్ వెలుఁగు గం ♦ గా జూటమందున్న చం
ద్రునితో, మేల్పులితోలుతో, డమరుతో, ♦ రుద్రాలతో, గౌరితో
మునిబృందంబుల వేదవాక్యములతో ♦ మోదంబుతో, నందితో
ననుఁగావంగ రమ్ము స్వప్నమున నై ♦ నన్ కణ్వలింగేశ్వరా!

16

మ. ఇలలోఁ బూజలనేకముల్ సలిపి, దే ♦ వేంద్రావనిన్ వారకాం
తలతోడన్ సుఖియించి, పుణ్యము కృశ ♦ త్వంబొందఁగా నీయిలా
తలమందున్ జనియించు సౌఖ్యముల నిత్యంబౌట చేనొల్ల, భా
సిలు నీమోక్షపదంబె నాకొసఁగుమా! ♦ శ్రీ కణ్వలింగేశ్వరా!

17

మ. మారారీ! బహుపాతకాత్ముఁడను, నే ♦ మందుండ, మూర్ఖుండ, నన్
జేరంజీరర! నీతులంగఱపరా! ♦ చిద్రూపముంజూపరా!
నేరంబుల్ సయిరించి కావర! జగ ♦ న్నిర్మాణ ధౌరేయసం
హారస్వేచ్ఛవిహార! ప్రోవవడిరా ♦ రా! కణ్వలింగేశ్వరా!

18

మ. పలురోగంబులు జుట్టుముట్టుకొని న ♦ న్బాధించువేళన్, సుమి
త్రులు పుత్రుల్ సతిబాంధవుల్ సతతమున్ ♦ దుఃఖింపఁగా, కాలదూ
తలుఁగొంపోయెడు వేళ, నోటఁ "బరమా ♦ త్మా"! యందునో లేదొ భా
సిలు నీనామముఁ బ్రస్తుతింతునిపుడే ♦ శ్రీ కణ్వలింగేశ్వరా!

శా. [illegible] [illegible] [illegible]
[illegible] [illegible]
[illegible] [illegible]
[illegible] ♦ [illegible] కల్యాణిగిరీశ్వరా

20

మ. ఎఱుఁగంజాలము నిన్ను [illegible] ♦ [illegible]
మెఱుఁగంజాలరి [illegible] ♦ [illegible]
న్నెఱుఁగంజాలుదు? [illegible] ♦ [illegible]
చిఱునవ్వొల్కెడు మోమునూవుఁగదవే ♦ శ్రీ కల్యాణిగిరీశ్వరా

21

శా. స్త్రీలోలుండవటందురా, [illegible] ♦ [illegible] గల్పితో
[illegible]; నిను గోరు పార్వతి [illegible] ♦ [illegible]
స్త్రీలోలుండవు [illegible] ♦ [illegible]
నిలఁగ్రీడ [illegible] సందియము [illegible] ♦ శ్రీ కల్యాణిగిరీశ్వరా

22

శా. [illegible] నిన్నునే [illegible] ♦ [illegible] బృందార [illegible]
[illegible] పర్వతము [illegible] ♦ [illegible]
పతీ! [illegible] ♦ [illegible]
[illegible] ♦ శ్రీ కల్యాణిగిరీశ్వరా

23

శా. [illegible] దప్పులను [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible] కల్యాణిగిరీశ్వరా

24

మ. అనలం బై సుదనాహనాలపముదా ♦ యం బాహుళిం జేయు, స్వ
ర్ణనగం బై, సుర ధేను కల్పతరు చిం ♦ తారత్నముల్ భాతిఁ గా
చునాసి మంత్రము భక్త బృందముల నం ♦ చుంబల్కు వాక్యంబు లె
ల్లనసత్యంబులు నమ్మఁ గావమని వే ♦ ల్పా! కణ్వలింగేశ్వరా!

25

శా. నీకోదండము మేరుపర్వతము, వి ♦ ఘ్నేశుండు నీపుత్రుఁడౌ,
నీకాంతామణి సర్వమంగళ, భవ ♦ న్మిత్రుండు పౌలస్త్యుఁడౌ,
నీకే యీశ్వరనామధేయమయినన్ ♦ భిక్షాటనన్ జేయఁగా
నీకే కర్మము దాపురించినది? తం ♦ డ్రీ! కణ్వలింగేశ్వరా!

26

మ. హుతభుక్చైత్రి విశాలఫాల! నుతదే ♦ వోత్తాల! యశ్రాంత స
న్నుతమానీంద్రసమూహపాల! త్రిజగ ♦ న్మోహైకసంశీల! సం
యుతదిక్చేల కపాలమాల! దురిత ♦ వ్యూహాభ్రవాతూల! ఫా
లతలాక్షిద్యుతకీల! శైలసుతలో ♦ లా! కణ్వలింగేశ్వరా!

27

శా. పద్యంబొక్కటినిల్చు శాశ్వతముగా ♦ ప్రాపించ మందంచు స
ద్విద్యావంతులు పల్కుచుందురు కృపా ♦ బ్ధీ! సర్వలోకేశ! స
ద్విద్యా సంకలితానుభావ కవితా ♦ పీయూషధారన్ మహా
విద్యానాథుఁడనై యొసంగుము దయా ♦ బ్ధీ! కణ్వలింగేశ్వరా!

28

శా. సాగ్రం బేఘుయు శీనిదై, సతతమా ♦ శాపాశసంబద్ధ సం
సారాంభోనిధి యందు మున్గి, దరిఁగా ♦ నన్ లేకయున్నాఁడఁబు
త్రా! రమ్మా! యని కేలుఁజాచి దరిఁజే ♦ ర్పన్ రాదె నన్నోమునా
శీరస్తుత్య పదారవిందయుగళా! ♦ శ్రీ కణ్వలింగేశ్వరా!

29

మ. క్షితిలోఁ గణ్వ మహానదిన్ మునిఁగి యా ♦ శ్రీకణ్వలింగాఖ్య యాటం
చరితభక్తిన్ భవదీయసన్నిధిని న ♦ ద్ధ్యాసీనుఁడై ముక్తిఁ సర్
మ్మతిలం జేసెదమానవోత్తముఁడు, తో ♦ డ్తోఁ జేరుఁ గైలాసమున్
శ్రితభక్తావన పారిజాత! వరదా! ♦ శ్రీ కణ్వలింగేశ్వరా!

30

మ. ధరలో దేహము శాశ్వతంబగుటబ ♦ ద్ధంబౌను సర్వేశ! కుం
జరభుక్తంబగు వెలగపండువలె నై ♦ శ్వర్యంబుఁ గొన్నాళ్ళకున్
హరియించున్. యిహలోకసౌఖ్యములని ♦ త్యంబౌటచే నొల్ల, నీ
పరమానంద పదంబుఁ జూపుమిఁక సాం ♦ బా! కణ్వలింగేశ్వరా!

31

మ. అలరాతిన్ వసియించు కప్పల, నర ♦ ణ్యంబందునన్ గొండచి
ల్వల, నండంబులఁ బక్షిసంతతిని, గ ♦ ర్భంబందు వర్ధిల్లు కూ
నలఁ బోషించెడు వాఁడెవాఁడు? క్షితిలో ♦ నన్ నీవకాకున్న చోఁ
బలుకంగావశమౌనె నీమహిమ సాం ♦ బా! కణ్వలింగేశ్వరా!

32

మ. సురయక్షోరగ కిన్నరాసుర నరస్తో ♦ మంబు ప్రార్థించినన్
వరముల్ ప్రీతినొసంగు నీవె, తపము ♦ న్గావింపు పెద్దానికై
తరఁగున్? నీకు ఫలప్రదాత యెవఁడో ♦ వాక్రుచ్చఁగా శక్తు లె
వ్వరు? నీగాథ లగాధమౌను శివసాం ♦ బా! కణ్వలింగేశ్వరా!

33

శా. గౌరీహృత్సుమచంచరీక! నుత భ ♦ క్తాలోక! ధావళ్య శా
రీరాలంకృత దండశూక! సకలో ♦ ర్వీమండితశ్లోక! పా
పారణ్యానలసుప్రతీక! కృతదై ♦ త్యారాతిశోక! లే
ఖారివ్యాళమయూక! సోచ్ఛ్రియసినా ♦ శా! కణ్వలింగేశ్వరా!

34

ఉ. [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible] లింగేశ్వరా!

35

మ. [illegible]స్తంబున [illegible] ♦ [illegible]
[illegible] కందారనుగాంచి [illegible] ♦ [illegible]
[illegible]మోదంబునఁదృష్టిఁ [illegible] ♦ [illegible]
[illegible] ♦ శ్రీ [illegible]లింగేశ్వరా!

36

శా. [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ శ్రీ [illegible]లింగేశ్వరా!

37

మ. [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ శ్రీ [illegible]లింగేశ్వరా!

38

శా. [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]లింగేశ్వరా!

39

మ. హితసద్భక్తమతావలంబ! గిరిజా ♦ హృత్పద్మరోలంబ! శ్రీ
పతికాదంబ! విధాతృకర్పరకృత ♦ ప్రాలంబ! ఫాలాక్ష సం
గతజ్వాజ్జ్వల్యశలంబ! దుష్టదనుజ ♦ గ్రావావళీశంబ! పా
పతమిస్రాంశు కదంబ! శర్వ! శివ! సాం ♦ బా! కణ్వలింగేశ్వరా!

40

మ. నినుమెప్పింపఁగలేను పూజలిడి, నే ♦ నీమంబుతోడం దపో
ధనులట్లున్ స్మరియింపలేను, కడుమం ♦ దప్రజ్ఞుఁడన్ గావున్
జనకా! గుఱ్ఱముగ్రుడ్డిపై చెడిన దా ♦ నాతప్పదన్నట్లు పా
వననామా! ననుఁగావఁదప్పదిఁక సాం ♦ బా! కణ్వలింగేశ్వరా!

41

మ. జయతుంగోద్రి, విరించి ముఖ్యతతికిన్ ♦ సౌఖ్యంబుఁజేకూర్పఁదు
ర్జయధీర త్రిపురాసుర ప్రముఖులన్ ♦ సంహారముంజేసి త
వ్యయ! యీగాథమహాద్భుతంబగునుగా ♦ దా! నిగ్రహానుగ్రహ
ద్వయసామర్థ్యుఁడవీవెకావె! శివసాం ♦ బా! కణ్వలింగేశ్వరా!

42

శా. నృత్యంబాడుచు భృంగినిన్నుఁబొగడన్ ♦ నీభార్యకోపించి, పా
దిత్యంబెంచక వానిపాదముల శ ♦ క్తిన్ లాగెఁదన్గోల్వమిన్
నిత్యా! కావుమనంగఁబాదమిడి వా ♦ నింగాచినావంటయా
చిత్యంబొప్పఁగ, నిన్నుఁబోలరెవరున్ ♦ శ్రీకణ్వలింగేశ్వరా!

43

మ. మునువర్షాఖ్యునిశిష్యుఁడయ్యుఁదొలుతన్ ♦ మూర్ఖుండునై సట్టిపా
ణిని నీసత్కృపచేత వ్యాకరణమున్ ♦ నిర్మించి, తబ్భిషుఁబె
ఖ్యైనుగాఁడే భువిఁబండితావళికి, నే ♦ డీ? నీవలెన్ భక్తతృ
ప్తినిఁగావించు దయాస్వరూపుఁడు? కృపా ♦ బ్ధీ! కణ్వలింగేశ్వరా!

44

శా. కాలుందున్మియు బాలభాగవతు మా ♦ ర్కండేయుఁ గాపాడితే
ఫాలాక్షానలకీలచేత మదనున్ ♦ భస్మంబుఁ గావించితే.
పాలన్ ముంపుము నీటముంపుమిఁక నన్ ♦ బాలింప శిక్షింప నిన్
బోలంజాలరు వేల్పులెవ్వరును శం ♦ భూ! కణ్వాలింగేశ్వరా!

45

మ. భళిరా! బ్రహ్మకపాలమాలికలు నీ ♦ వక్షస్థలిన్ వ్రేలు, శ్యా
మలసద్దేహు దశావతారముల సం ♦ బంధంబులౌ చిహ్నముల్
నిలువెల్లన్ ధరియింతివందువలనన్ ♦ నిత్యుండవీవంచుఁ బూ
వులఁగ్రై సేతు సదాశివా! యని స్వయం ♦ భూ! కణ్వాలింగేశ్వరా!

46

మ. గరళగ్రీవ! మహానుభావ! సురభ ♦ క్తవ్యూహ సంరక్షణో
త్కరరాజీవ! ఫణీంద్రజీవ! నుతవే ♦ దస్తోమ సంరావ! సుం
దరగంభీర విలాసితోజ్జ్వల సువ ♦ ర్ణగ్రావగాండీవ! శం
బరవేషాహవసుప్రభావ! సతతదే ♦ వా! కణ్వాలింగేశ్వరా!

47

శా. ఈవేసర్వము నాకటంచు మదిలో ♦ నేనమ్మినానయ్య, నా
కీవే మోక్షపదంబు వత్సలత, నా ♦ హృద్యంబులన్ దీర్పవే
కావంగా వృషభేంద్రవాహనముపైఁ ♦ గారుణ్యమే పారఁగా
రావా! దీనుఁడఁగావవా! యుభవ! శ ♦ ర్వా! కణ్వాలింగేశ్వరా!

48

మ. దురితాత్ముండు ఖలుండు జారుఁడనుచున్ ♦ దూషింపనీ, కానిచో
హరదాసుండని మంచివాఁడనుచు న ♦ త్యంతంబు భూషింపనీ
పరుల్ లెక్క యొనర్ప, నమ్మితి భవ ♦ త్పాదాబ్జముల్, మోక్షపుం
దెరువున్ జూపి యనుగ్రహింపుము కృపా ♦ బ్ధీ! కణ్వాలింగేశ్వరా!

49

శా. లేదే కట్టఁగ వస్త్రమేన్నుపులి ♦ తో లేకాని, భక్షింపఁగా
లేదే కంచము పుర్రెగాని, తొడవుల్ ♦ దేహంబునన్ దాల్పలే
వే దర్వీకర పంక్తిగాని, వృషభం ♦ బే కాని నీకశ్వమున్
లేదే యెక్కఁగ, వింతనీ చరిత శూ ♦ లీ! కణ్వలింగేశ్వరా!

50

మ. వడిఁగణ్వాపగ, బెస్త, వేయువలఁజే ♦ వన్ లాగినన్, రాక, త
ద్వడిలోనం దిగి, నాగకన్యకల దే ♦ వస్థానముల్గాంచె, నా
తఁడుఁగొన్నాళ్ళకు నింటికేగి సతికిన్ ♦ దద్గాథఁజెప్పంగఁజా
వఁడె తత్కన్యల శాపముం దగిలి సాం ♦ బా! కణ్వలింగేశ్వరా!

51

మ. హతుఁడై పోయె జలంధరాసురుఁడు, మ ♦ ర్యాగంబు సేయన్ బ్రజా
పతియౌ దక్షుఁడుఁ బొందెఁగో త్రైతల, ము ♦ న్వైవస్వతుండాజిలోఁ
బతనుండై తన ప్రాణముల్ విడిచెభో! ♦ వైరంబు నీతోడనా?
అతికోపంబు వినాశకారణముగా ♦ దా! కణ్వలింగేశ్వరా!

52

మ. సకలప్రాణులు పుట్టినంతటనె యు ♦ చ్ఛ్వాసంబుఁగావించు, నే
ర్పక యేపిట్టలు ఱెక్కలంగదుపు, న ♦ ల్పంబైన బీజావళిన్
బ్రకటోత్పన్న మహామహీరుహాకదం ♦ బంబందునన్నిదు సృ
ష్టికళాచిత్రమె యింక శక్యమగునా? ♦ శ్రీకణ్వలింగేశ్వరా!

53

మ. సభలో రత్నము పండితుండు, నిశకున్ ♦ జంద్రుండు రత్నంబు, సౌ
రభరత్నం బగు నందికేశ్వరుఁడు, స్త్రీ ♦ రత్నంబు శయ్యాతటిన్
నభమందున్ రవిరత్నమౌ, గిరుల ర ♦ త్నంబౌ సువర్ణాద్రి, స్వ
ర్విభులన్ రత్నము నీవెకావె కరుణా ♦ బ్ధీ! కణ్వలింగేశ్వరా!

54

శా. ఫాలాక్షానలదగ్ధకామ! విలస ♦ ద్భక్తావనోత్ప్రేమ! లో
కాళిప్రస్తుతనామ! కుక్షిగతలో ♦ కస్తోమ! ధావళ్యభా
కైలాసాచలధామ! మూర్ధ్నిభృతగం ♦ గాసోమ! నాగావళీ
మాలాలంకృతభీమ! పార్శ్వభృతభా ♦ మా! కణ్వలింగేశ్వరా!

55

మ. శమనధ్వంసుఁడ వీశ్వరుండవయు భి ♦ క్షాందేహి యంచుం గపా
లముఁ జేఁబూనియు గేహగేహమున ని ♦ ల్వన్ వచ్చు తద్ద్రవ్య మే
యమితానందముతో గ్రహించెదవు నీ ♦ వా భిక్షులోఁ గొంత భి
క్షు మదీయాత్మయుఁ దృప్తిఁ బొందనిడుమీ ♦ శా! కణ్వలింగేశ్వరా!

56

మ. అతిమూర్ఖుండు, విదేశవర్తనుఁడు, స ♦ త్యాంతంబు ఘోరవ్యధో
ద్ధతిలో మున్గి చరించు సేవకుఁడు, ని ♦ త్యంబున్ మహారోగ పీ
డితుఁడున్, దావకభక్తిశూన్యుఁడక్షుధా ♦ టీభూతదారిద్ర్యుఁడున్
క్షితిలోఁ జచ్చినవానితో సముఁడుఁగా ♦ శ్రీకణ్వలింగేశ్వరా!

57

శా. పుట్టెన్ దామరసంబు పంకిలములో ♦ ముత్యంబులున్ శుక్తులన్
బుట్టెన్, బుట్టెను పట్టుదారములు పు ♦ ర్వుంగుంపునన్, స్వర్ణమున్
మట్టిన్ బుట్టినమాడ్కి, భక్తుఁడగు ధీ ♦ మంతుఁడు ప్రారబ్ధతన్
బుట్టెన్ నీచకులంబునందును స్వయం ♦ భూ! కణ్వలింగేశ్వరా!

58

మ. పిడుగుల్ మేఘములందు, హాలహాలము ♦ బ్ధిన్, బుప్పిడివ్యాధిన్
గుడిమీఁదన్ బడురావి, పుణ్యనదులం ♦ దున్ గ్రాహముల్, జిచ్చు పే
రడవిన్, సస్యమునందు ముల్లెవలె, ది ♦ వ్యంబైన వంశంబులోఁ
గడుదుర్మార్గుఁడు బుట్టుఁగాలగతి ను ♦ గ్రా! కణ్వలింగేశ్వరా!

59

మ. భువినీటంబడి మున్గువేళను, మహా ♦ ఘోరతప్రిజంబుల్ సదా
రవముల్ జేసెడువేళ, ద్వాదశ సహ ♦ స్రాంశుల్ జనింపన్ మహా
పవమానంబులువీచువేళ, ఢమరున్ ♦ వాయింపుచున్ స్వీప్రతాం
డవముం జేతువు దుష్టదానవ విలుం ♦ ఠా! కణ్వలింగేశ్వరా!

60

మ. అరవిందాసన ముఖ్యదేవనుత పా ♦ దాంభోజ! భక్తావళీ
సురభూమీజ! పటీరపారదహిమాం ♦ శుభ్రాజ! భృంగాజ! సుం
దరడోలాయజటాళుడుంగ గతజ్యో ♦ త్స్నాతేజ! ఓంకార కుం
జరభాస్వచ్ఛకరాజ! పాలితబిడా ♦ జా! కణ్వలింగేశ్వరా!

61

మ. నవలన్ జూచుటయున్, జతుర్ముఖపురా ♦ ణంబన్న, జూదంబన్
వివిధోత్సాహముతోడఁ జేరెదరు కా ♦ నీ, నీచరిత్రంబులు
త్సవముల్గాంచుటకిచ్చగింపరుగదా ♦ సత్యస్వరూపా! సదా
శివమూర్తీ! కలికాల చిత్రమిదియే ♦ శ్రీకణ్వలింగేశ్వరా!

62

మ. ధనమెవ్వానికిఁగల్గునో నతఁడె వి ♦ ద్యావంతుఁడున్ వన్నె కె
క్కినమేల్బ్రాహ్మణుఁడౌను,సౌమ్యుఁగలవం ♦ శీకుండౌనమాంబాయనం
గను చిత్రంబగుఁ దద్ధనంబునడుఁగన్ ♦ గౌరీశ! త్వద్భక్తి స
ద్ధనమున్ సత్కృపతోన సంగుము మహా ♦ త్మా! కణ్వలింగేశ్వరా

63

మ. ధనమార్జించినవానినింగనిన మ ♦ ర్త్యవ్రాతముల్ ప్రేమతో
ఘనతన్ ప్రోత్రముఁజేయుచుండునహహా! ♦ కాలానుసారంబునకా
ధనమెల్లన్ హరియించువేళ నొకఁడై ♦ నన్ రాఁడు, తానెంత పి
ల్చిన మాట్లాడఁడదేలనో శివశివా! ♦ శ్రీకణ్వలింగేశ్వరా!

64

శా. కేలందావళమొప్పఁగా, నిలువుటం ♦ గీదాల్చి, రుద్రాక్షముల్,
ఫాలంబందు విభూతియుందనరఁగాఁ ♦ బంచాక్షరీమంత్రమున్
వాలాయంబు జపించుచున్ బరులకాం ♦ పల్ దీయనుంకించు దు
శ్శీలుం భక్తునిగాఁదలంపఁదగునా? ♦ శ్రీకణ్వలింగేశ్వరా!

65

శా. మాతంగాన్వయజాతయైతవరు నా ♦ మాతంగినిన్వోర నే
రీతిన్ బెండ్లియొనర్చుకొంటివి మునుల్ ♦ సృష్టించిరస్పృశ్యతా
మాతంగుల్ నినుఁజేరరాదని మహా ♦ త్మాః ధర్మశాస్త్రంబులీ
రీతుల్ నమ్మఁగవచ్చునాకొ? శశిధా ♦ రీ! కణ్వలింగేశ్వరా!

66

శా. మాలన్ ముట్టినఁ బాపమంచువిబుధుల్ ♦ మాట్లాడుటల్ ధర్మమే?
మాలా! తమ్ముఁడ! రమ్మటంచుబిలువన్ ♦ మర్యాదలోపించునే?
మేలా? వారలనంటమైలనిరి! లే ♦ వే ప్రాణముల్? రక్తమాం
సాలు న్మాలకిదేటిఘోరము మహే ♦ శా! కణ్వలింగేశ్వరా!

67

శా. నీకుంబ్రీతికపాలమాల, కళమే ♦ నిన్గొల్చు భక్తావళుల్
నీకంఠంబునఁబూలమాలలిడఁ, బో ♦ నీ, మాలలేకున్న చో
నేకళ్యాణముఁగూడ రంజనముఁగా ♦ దీ మాలశబ్దంబు ని
న్నీ! కాకోలమురీతిఁజూడఁదగునా? ♦ శ్రీ కణ్వలింగేశ్వరా!

68

శా. నాకున్నామ మతంగమానియగుట ♦ న్నా చుట్టముల్మాదిగల్
సాకంజూడుఁడు దేవళంబునకు మా ♦ లల్ మాదిగల్ వచ్చినన్
నాకుమీాసములయ్యె వారలనినిన్ ♦ బ్రార్థించుభక్తాళితో
శ్రీకంఠా! వచియింపవేమి? తగవా? ♦ శ్రీకణ్వలింగేశ్వరా!

69

మ. పరమేష్ఠి కృతదివ్యసూత! సకల ♦ బ్రహ్మాండభాండావళీ
హరసంరక్షణనేత! సజ్జనమయూ ♦ రానందజీమూత! స్వ
చ్చరితఖ్యాత! ధృతాత్మభావర కపా ♦ లవ్రాత! భక్తాపదు
ద్ధరణోత్కృష్ట పదాంబుజాత! పురజే ♦ తా! కణ్వలింగేశ్వరా!

70

మ. అతిదుర్మార్గుఁడొకండుఁ జేరిధనమున్ ♦ యాచించె మత్సోదరీ
పతి, నీకుంటమి, వాఁడు బాకున, మహా ♦ పాపాత్ముఁడై క్రుమ్మఁగా
హతుఁడై పోయె, నకాలమృత్యువునకా ♦ హారంబుగా, నీదుశా
శ్వతనిర్వాణ సుఖంబు వానికిడు మీ ♦ శా! కణ్వలింగేశ్వరా!

71

శా. సానందుండొక నాఁడు నారకుల క ♦ ష్టంబుల్ విలోకించి బ్ర
హ్మానందంబున బోధఁ జేసెను భవ ♦ న్మంత్రంబు పంచాక్షరిన్
దానిన్ వారు పఠింపఁ జేరిరి భవ ♦ త్సాన్నిధ్యమున్, జేతున
య్యా! నీమంత్రజపంబ నారతము సాం ♦ బా! కణ్వలింగేశ్వరా!

72

మ. అకటా! మేనధరింప వస్త్రములు లే ♦ కల్లాడు బృందారక
ప్రకరంబున్ గనినీయనుజ్ఞ నరుదా ♦ రన్ దేవలబ్రహ్మ ఋ
షికతో వస్త్రములల్లి దేవతల క ♦ ర్పించెన్, సురల్మెచ్చ, నీ
దుకటాక్షంబునఁ గాదె, దీనజనబం ♦ ధూ! కణ్వలింగేశ్వరా!

73

మ. కలశీసంభవమౌనిద్రావె నొకగు ♦ క్కన్ సప్తవారాశులన్
జ్వలనున్ శ్రీపతిపండితుండు ముడిచెన్ ♦ వస్త్రంబునన్ లోకసం
కులముల్ వాదములో దధీచి చరణాం ♦ గుష్ఠంబునన్ జూపెఁ గం
పిలుని భక్తుల కెవ్వఁడైనఁ గరుణా ♦ బ్ధీ! కణ్వలింగేశ్వరా!

74

మ. శ్రితసత్కాననవాసత్రీ! శ్రీపతిసుర ♦ శ్రేష్ఠామరప్రార్థితా వ
ర్జితచారిత్రీ! కపాలపాత్రీ! భృతవ ♦ హిమ్మాద్రిధన్వగోత్రీ! జ్యాం
భితభావశ్య విషప్రసూనశితకుం ♦ భీకామదిగాత్రీ! ప్రా
ర్థితగోనాయకపత్రీ! వైశ్రవణమి ♦ త్రా! కణ్వలింగేశ్వరా!

75

మ. సుతశాపంబునఁగుష్ఠరోగియయి నీ ♦ శ్లోకంబులన్ వ్రాసి సం
స్తుతిసేయంగ మయూరసత్కవికిఁద ♦ ద్రోగంబుఁబోఁ కార్చి, యం
చితమౌవజ్రశరీరమిచ్చితివి, నిన్ ♦ సేవించుభక్తాళి వాం
ఛితముల్ దీర్పకయుందువే పురహరా! ♦ శ్రీకణ్వలింగేశ్వరా!

76

మ. తమిబల్మిన్ గిరివుండు, పట్టునఖవా ♦ స్త్రన్యస్త్రపాత్రోత్త్రగం
ధముభూమింబడఁగా, శివార్పణమనన్ ♦ గాలుండుస్వర్గాధి ప
త్యమిడెన్ వానికిఁ, వాఁడుస్వర్ధనవదా ♦ న్యత్వానఁద్వత్ప్రీతి జ
న్మముదాల్చెన్ బలిచక్రవర్తియన సాం ♦ బా! కణ్వలింగేశ్వరా!

77

మ. తనకన్నిచ్చిన మెచ్చిశ్రీహరికి వా ♦ త్సల్యంబుతోఁడన్ సుద
ర్శనచక్రంబిడినావు; ఘోరతపమున్ ♦ సల్పంగ రక్షించితివ
ర్జునునిన్ బాశుపతాస్త్రరాజమిడి; సం ♦ స్తుత్యంబుఁగావింప, ద
ర్శనమిప్పింప విదేమికోపము? మహే ♦ శా! కణ్వలింగేశ్వరా!

78

మ. శివగీతల్ గలశీజుసన్నిధిని నే ♦ ర్చెన్ భక్తితోఁడన్; మహా
హవమందున్ దశకంఠముఖ్యరిపు సం ♦ హారంబుఁగావించె, సే
తువుచెంతన్ శివలింగమున్నిలిపి మో ♦ తో భక్తిఁబూజించె, రా
మ విభుండాతఁడు నీకుభక్తుఁడు మహా ♦ త్మా! కణ్వలింగేశ్వరా!

79

శా. క్షీరాంభోధిని దేవదానవులు వా ♦ సిం దచ్చి, దుర్వార గం
భీరాభీలవిషంబుఁ బుట్టి జగతిన్ ♦ విధ్వంసముం జేయఁగా
వారల్ భీతిలి నిన్ను వేడ, విషమున్ ♦ భక్షించి, రక్షించితో
కారుణ్యంబున సర్వలోకములను ♦ గా)! కణ్వాలింగేశ్వరా!

80

శా. భూమిన్ శ్రీశు, హాలంబు రాము, మహోషంబున్ గాలునిన్, గిన్నర
స్వామిన్ బీజములగ్గు, నీకుఁ గలదు ♦ తుంబొండు, నీ సేవక
స్తోమం బెంతయొ సాయమయ్యెదము, స్వ-ం ♦ దుండుండు గోరత్నకై
భూమిం దున్నము, భిక్షమెత్తుకుము శం ♦ భూ! కణ్వాలింగేశ్వరా!

81

మ. భృగుశాపంబున ధాత్రిలో మురహరుం ♦ డేచచ్చు చుం బుట్టుచుం
డెఁగదా! యింద్రపదంబుఁ బొంది, నహుషుం ♦ డే కాననంబందు ప
న్నగరూపంబు ధరించె మానులలుకన్ ♦ శాప్యంబిడన్; నీ శుభ
క్త గణ క్రోధము జేయమై చెలఁగు భ ♦ ర్గా! కణ్వాలింగేశ్వరా!

82

శా. ఫాలాక్షానల కామదాహ! భరిత ♦ బ్రహ్మాండసందోహ! శ్రీ
కైలాసాచలరమ్యగేహ! శ్రితభ ♦ క్త వ్యూహ! గోవాహ! యు
త్తాలప్రస్ఫుట దందశూకచయ రు ♦ ద్రాక్షేభశార్దూల చ
ర్మాలంకారితదేహ! శైలసుత మో ♦ హా! కణ్వాలింగేశ్వరా!

83

మ. కనకంబొద్దు సుగంధమున్, ఫలములా ♦ కాంతారకంబాము-ఁజం
దనధాత్రీజమునందు పుష్పములు, వి ♦ ద్యాంసుం జిరంజీవిఁగా
ధనిఁగాఁ జేయని భారతీపతికి, మూ ♦ర్ధచ్ఛేదముం జేసినా
వన నవ్వానికి నర్హ శిక్షయగు నీ ♦ శా! కణ్వాలింగేశ్వరా!

84

మ. కలభశ్రేణికి దంతములలిగినన్ గంఠీరవవ్యాఘ్రమం
డలికిన్ జర్మము, స్త్రీచయంబునకు సౌందర్యంబు, వృక్షాళికిన్
ఫలముల్, మర్త్యులకున్ ధనంబు, నరిమద్వర్గంబు భక్తాళికిన్
గలఁచున్ వైరముఁదెచ్చుఁదద్గుణములు గ్రా! కణ్వలింగేశ్వరా!

85

మ. పతిశత్రుండగు జారభామలకు, లోభస్వామికిన్ యాచక
ప్రతతుల్ శత్రువులోషధీపతియె చోరశ్రేణికిన్ వైరి, దు
ర్మతికిన్ శత్రువుబోధకుండు, శ్రితసన్మార్గావళీ పాపసం
తతికిన్ శత్రువునీవె, భక్తజన రక్షా! కణ్వలింగేశ్వరా!

86

మ. నరుఁడున్ నారియు, వాణి, వీణయును బాణంబశ్వమున్ శాస్త్రమున్
బురుషప్రాప్తవిశేషతన్ సతముఁ బొందున్ యోగ్యతాయోగ్యతల్
హరికై భూరితపంబొనర్చియు నిరీహంబొంది, నిన్గొల్వ సు
స్థిరనిర్వాణమొసంగవే ధ్రువకున్ శ్రీకణ్వలింగేశ్వరా!

87

శా. పాఱుండగ్ని, యముండు, పార్థివుఁడు కూపారంబు, తుండంబు యా
గారంబియ్యవి పూరితంబులయ్యెన్ గాంక్షించు నేకానియే
పారం దృప్తివహింపకున్నగతి, నీ భక్తుండు నీరూపమిం
పారం జూచియుఁ దృప్తిఁబొందఁడు మహాత్మా! కణ్వలింగేశ్వరా!

88

శా. పారావారనిషంగ! ఘోరదనుజవ్రాతాబ్జమాతంగ! శా
రీరప్రాప్తభుజంగ! శైలతనుజాహృత్పద్మసంచార ఝుం
కారోన్మాదితమత్తభృంగ! నుతభక్తవ్యూహపాపాగ్నినీ
హారారణ్యపతంగ! పంచశరభంగా! కణ్వలింగేశ్వరా!

89

మ. శివ! నీస్వీయచరిత్రచిత్రమగు, నిన్ ♦ సేవించు భక్తాళికిన్
నవనిక్షేపసుమేరుకల్పకసుధా ♦ న్నంబాదిగాదివ్యవై
భవముల్ బ్రీతినొసంగి, చర్మమహుళ్ళన్ ♦ భస్మాదులన్ మేనదా
ల్చి విషాహారముఁగొన్న వాఁడ వహహా! ♦ శ్రీకణ్వలింగేశ్వరా!

90

మ. శివభక్తుండగు రావణాసుర శిర ♦ చ్ఛేదంబుఁగావింప, రా
ఘవుఁడంధుండయి రావణార్చితపు లిం ♦ గంబుల్ మహాభక్తితో
"శివకోడా" దితలంబులన్ నిలిపిగొ ♦ ల్చెన్ దానసంధత్వమా
యవనీజాతమనోహరున్ విడిచె గా ♦ దా! కణ్వలింగేశ్వరా!

91

మ. హర! సర్వేశ్వర! భక్తపాల! వరదా! ♦ హాలాహలాహార! శం
కర! యంచున్నను నిత్యముందలఁచు భ ♦ క్తగ్రామణుల్, లోకభీ
కరవైవస్వతరాట్తురంగమహిమ ♦ గ్రైవేయఘంటామహో
గ్రిరవంబుల్ గలలోనైన వినరు ♦ గా! కణ్వలింగేశ్వరా!

92

శా. ఏలీలందయఁజూతువోననుఁగృపా ♦ బ్ధీ! దుఃఖదావాగ్నిలోఁ
గాలిం జేసితివే పురాకృత మహా ♦ కర్మంబు నన్నంటెనో
ఫాలాక్షా! గిరిజా మనోహర! భవ ♦ త్పాదాబ్జముల్ నమ్మితిన్
జాలింజూపు ముపేక్ష సేయకు మహే ♦ శా! కణ్వలింగేశ్వరా!

93

శా. సూరిస్తుత్యధగద్ధగాయతపరం ♦ జ్యోతిర్మయాకార! శా
రీరాలంకృతసర్పహార! నగజా ♦ హృత్పద్మసంచార! సం
సారాంభోధరరాట్సమీర! సకల ♦ స్రష్టాండభాండేయతా
హారోద్భూతగభీర! మేరునగధీ ♦ రా! కణ్వలింగేశ్వరా!

94

శ్రీశైలాది సమస్తపుణ్యనదులన్ ♦ సేవించినన్ గాని, హృ
త్కోశంబందు భవత్పదాబ్జములు సం ♦ స్తుత్యంబుగా నింపమిన్
లేశంబైన ఫలంబులేదు, మదిలో ♦ నిన్గొల్చు సద్భక్తుఁడే
దేశంబందున్నను ముక్తుఁడగుఁగా ♦ దే! కన్యాలింగేశ్వరా!

95

తలిరుంబోఁడులు, సత్యభాషణము, వి ♦ ద్యల్, శిల్పముల్, రత్నరా
కులమున్, శౌచము నెస్థలిన్ గల్గినన్ ♦ బూజ్యంబులౌ భాతిని
శ్చలమార్గంబున నిన్నుఁ గొల్చెడు భవ ♦ త్పద్భక్తబృందంబులే
కులమందుండినఁ బూజ్యులయ్యెదరు, భ ♦ ద్రా! కన్యాలింగేశ్వరా!

96

ధనియౌదాత, విరాగవంతుఁడగు వి ♦ ద్వాంసుండు, న్యాయంబుగా
జనులన్ బాలనసేయు భూమిపతియున్ ♦ సౌశీల్యయౌ కాంత, శ
స్త్రనిపాతంబునకోర్చు సత్వవసుఁడు, భవ ♦ ద్భక్తుండు, భూమండలం
బునకున్ మండనులై చెలంగెదరు శం ♦ భూ! కన్యాలింగేశ్వరా!

97

నరసింహాకృతిఁ బూని, శౌరి, సురలన్ ♦ బాధింపఁ దద్రక్షకై
శరభాకారముతోఁ దదాకృతిననిన్ ♦ సంహారముం జేసి, త
ద్దరి చర్మంబు ధరించుటెల్ల శరభా ♦ ఖ్యానంబునం దొప్పె, శం
కర! నీశక్తి మహాద్భుతంబగును భ ♦ ర్గా! కన్యాలింగేశ్వరా!

98

ఉదయార్క ప్రతిమాననేత్రగత వి ♦ ద్యుచ్ఛ్రేణ! శుంభన్మహా
కదనోద్ధూళిత పంచబాణ! నిజభ ♦ క్తప్రాణ సంత్రాణ! యు
ష్మత్కర రక్ష కృషనప్రవీణ! నుతదీ ♦ నప్రాయహాకళ్యాణ! పూ
ర్ణదయాపాంగధురీణ! వారినిధితూ ♦ ణా! కన్యాలింగేశ్వరా!

99

శా. శార్దూలద్విపచర్మధారణనమో! ♦ సర్వేశ్వరాయానమో!
నిర్ధాత్రిణ్యసమూహశిక్షణనమో! ♦ నిర్వాణదత్రానమో!
నిర్దోషాయనమో! మహేశ్వరనమో! ♦ నిత్యాయ! దుష్టావళీ
పూర్ద్వాహాయనమో! గిరీశ! శివ! శ్యం ♦ భూ! కణ్వలింగేశ్వరా!

100

మ. శివదా! మారజితారి! భక్తజన సం ♦ సేవ్యా! హరా! దక్షయా
గ వినాశా! పరమేశ్వరా! గరళభ ♦ క్షా! అర్ధనారీశ్వరా!
భవ! రుద్రా! త్రిపురాంతకా! పశుపతీ! ♦ ఫాలాక్ష! యంచున్న నున్
స్తవమున్ జేయుచునుంటిఁ గావుము మహే ♦ శా! కణ్వలింగేశ్వరా!

101

శా. శ్రీకంఠుండవు నీవు, భక్తియుతులై ♦ శ్రీకంఠవంశోద్భవుల్
నీ కుంభూజలొనర్చు చుండిరి సదా, ♦ నీకంఠహారంబుగా
నాకావ్యస్థితపద్యపుష్పచయమున్ ♦ మాల్యంబుగాఁ గూర్చి యే
నీకర్పించితిఁ గావ రమ్మిటకు తం ♦ డ్రీ! కణ్వలింగేశ్వరా!

102

మ. సుతపోధన్యుఁడు, కణ్వమౌని వరుఁడి ♦ చ్చోటన్ని నున్నిల్పె, న
న్నితరాల్గామెన్నొ! కాని యెవ్వరయినన్ ♦ నిష్ఠార్చి సద్భక్తితో
శతకంబొక్కటి వ్రాయఁగల్గిరె? భవ ♦ త్సాహాయ్యతన్ దీని వ్రా
సితి సిద్ధానికి శాశ్వతత్వమిడుమా! ♦ శ్రీ కణ్వలింగేశ్వరా!

103

మ. మమతన్ మేనధరించుచుంటివిక దా ♦ మత్తేభ శార్దూలచ
ర్మములన్, నేను భవత్కటాక్షమున, నీ ♦ మత్తేభ శార్దూల వృ
త్తములన్ గానిక నిచ్చినాఁడనఘ, మహా ♦ త్మా! తృప్తినింబొంది, పా
పములన్ బాపి పరిగ్రహింపుమిక సాం ♦ బా! కణలింగేశ్వరా!

104

భవదీయోత్తమ పాదభక్తియుతుఁడన్ ♦ బల్లాన్వయాంభోధి సం
భవుఁడన్, వైభవపూరి తాంగరపురీ ♦ వాసుండ, దేవాంగుఁడన్
కవితాకన్య నొసంగితిన్, బసవలిం ♦ గం బండ్రునన్ పార్వతీ
ధవ! నీవేగతి, యెట్లుఁగాచెదవొ రు ♦ ద్రా! కన్యాలింగేస్వరా!

105

వినుమయ్యా! గ్రహచక్రవర్తి ద్విచతు ♦ శ్వేదండచంద్రాఖ్యాసం
ఖ్యానునొప్పారెడు శాలివాహన శకం ♦ బందొప్పు శ్రీసర్వజి
త్తునిజశ్రావణశుద్ధ సప్తతిధియం ♦ దున్ శుక్రవాంబునా
డనఘా! దీనిని నీకొసంగితివి భ ♦ ర్గా! కన్యాలింగేశ్వరా!

సంపూర్ణము.

ప	పా	తప్పు	ఒప్పు
2	3	దేశికస్వామిని	దేశికోత్తంసునికి
6	2	నోమెవరినమ్మాః	నేసతినిమాంతా!
23	2	పుటుల్	పుగన్

శ్రీ కణ్వలింగేశ్వర శతకము

13709